# నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 16 డిసెంబర్ 2023 | SATURDAY, DECEMBER 16, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 8







# మిగ్‌జాం తుపాన్ విధ్వంసం

మిగ్‌జాం తుపాను ఉమ్మడి జిల్లా రైతాంగాన్ని తీరొక్క విధంగా నష్టపరిచింది. కోతకొచ్చిన వరి, మిర్చి, పత్తి పంటలను నీటిపాలు చేసింది. చెరుకు, మొక్కజొన్న, పొగాకు, వేరుశనగ, కూరగాయల పంటలను దెబ్బతీసింది. కల్లాలు, రోడ్ల వెంట, కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరి ధాన్యాన్ని తడిపి ముద్ద చేసింది. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేసిన వ్యవసాయాధికారులు ఖమ్మం జిల్లాలో 53 వేల మంది రైతులకు చెందిన 83 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. భద్రాద్రి జిల్లాలోనూ 60 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అక్కడి వ్యవసాయ శాఖ అధికారులు కొద్ది రోజుల క్రితమే ప్రాథమిక నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు అందజేశారు. కోతకొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు ఇప్పటికీ దిగులు చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని, పరిహారం, సాయం అందించాలని ఉమ్మడి జిల్లా రైతులు కోరుతున్నారు.

–ఖమ్మం, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు రూ.600 కోట్ల నష్టం
- ఉన్నతాధికారులకు నివేదిక అందజేసిన వ్యవసాయ శాఖ
- పరిహారం, సాయం కోసం అన్నదాతల ఎదురుచూపు

మధ్య పేజీలో..



అశ్వారావుపేట మండలంలో వరదనీటిలో ఉన్న పంటను ఒడ్డుకు చేర్చుతున్న రైతులు (ఫైల్)



అశ్వారావుపేట మండలంలో తుపాన్ ప్రభావంతో భారీ వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం (ఫైల్)



సచివాలయంలోని తన చాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపడుతున్న మంత్రి తుమ్మల

## పామాయిల్ సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి

- ఆయిల్‌పాం సాగుతోనే రైతుల జీవన ప్రమాణాలు మెరుగు
- వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతల స్వీకరణలో తుమ్మల నాగేశ్వరరావు
- రాష్ట్రంలో ఐదు పామాయిల్ పరిశ్రమల స్థాపన ఫైళ్లపై తొలి సంతకం
- 110 రైతువేదికల్లో వీసీలు నిర్వహించేందుకు రెండో సంతకం

8

## వరాహావతారంలో వైకుంఠ రాముడు

- మూడో రోజుకు చేరిన ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు
- స్వామివారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు
- రామయ్యను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులు
- అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మధ్య పేజీలో..



వరాహావతారంలో భక్తులకు దర్శనమిస్తున్న భద్రాద్రి రామయ్య

## ఆత్మవిశ్వాసం నింపేందుకే క్రీడలు

- దివ్యాంగుల క్రీడల ప్రారంభోత్సవంలో ఖమ్మం జిల్లా సంక్షేమాధికారి సుమ
- జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు
- వివిధ రకాల ఆటల్లో పాల్గొన్న 280 మంది దివ్యాంగులు

మధ్య పేజీలో..



పరుగుపందెంలో పాల్గొన్న దివ్యాంగులు

## పరమపవిత్రం.. ధనుర్మాసం

- భగవత్‌ప్రాప్తి సర్వవ్యాప్తం కావడం కోసమే 'ధనుర్మాస వ్రతం'
- రేపటి నుంచి జనవరి 14 వరకు ధనుర్మాస ఉత్సవాలు
- కన్నులపండువగా జరుగనున్న గోదా - రంగనాథుల పరిణయం
- వైష్ణవాలయాల్లో మార్మోగనున్న తిరుప్పావై ప్రవచనాలు

మధ్య పేజీలో..